www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
11 జూలై 2023
సంపుటి:1 సంచిక:261

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




## ఏవి పెండింగ్ లేవు

**గతంలోనే 3 బిల్లులకు గవర్నర్ ఆమోదం.. పెండింగ్ బిల్లులపై రాజ్‌భవన్ క్లారిటీ..**

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య పెండింగ్ బిల్లుల వివాదం నడుస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయంపై రాజ్ భవన్ స్పందించి క్లారిటీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో లేవని వివరించింది. గతంలోనే 3 బిల్లులను గవర్నర్ ఆమోదించారని.. మరో 2 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారని తెలిపింది. మిగిలిన బిల్లులపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారని రాజ్ భవన్ స్పష్టం చేసింది. ఇటీవల ప్రధాని మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా బిల్లులు పెండింగ్‌లో పెట్టిన గవర్నర్‌కు మోదీ ఓ మాట చెబితే బాగుండేదని కేటీఆర్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రాజ్ భవన్ స్పందించింది.

**తెలంగాణ బ్యూరో- విశాల భారతి:**

**కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంతో డీకే శివకుమార్ (DK) పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు ప్రతికూల పరిస్థితులు నెలకొన్నా తన వ్యూహరచనతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చడంలో ట్రబుల్ షూటర్, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా పోల్ మేనేజ్మెంట్, మీడియా మేనేజ్మెంట్, పార్టీ అంతర్గత వ్యవహారాలు చక్కదిద్దడం వంటి అనేక అంశాల్లో డీకేకు మంచి పట్టుందని హైకమాండ్ గుర్తించింది. ప్రస్తుతం డిప్యూటీ సీఎం, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న డీకేకు.. తెలంగాణ కాంగ్రెస్‌బాధ్యతలను కూడా అప్పగించినట్టు తెలుస్తోంది.**





# తెలంగాణపై డీకే శివకుమార్ నజర్.!



## కర్ణాటక సరిహద్దు జిల్లాలపై స్పెషల్ ఫోకస్

- నియోజకవర్గాల వారిగా డేటా సేకరణ
- తెలంగాణ రాష్ట్రంలో కన్నడ మాట్లాడే ప్రజలే టార్గెట్
- రంగంలోకి దిగిన 300మంది డీకే టీం మెంబర్స్
- యూత్ కాంగ్రెస్ సభ్యులతో డీకే స్పెషల్ వర్కింగ్ ఫోర్స్
- తెలంగాణపై ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రత్యేకమైన శ్రద్ధ

**డీకే చేతుల్లో రిమోట్**

కాంగ్రెస్‌లో పరిస్థితులను చక్కబెట్టడానికి డీకే ఇప్పటికే రంగంలోకి దిగేశారని.. పార్టీలో చేరికల నుంచి ట్రబుల్ షూటింగ్ వరకు అన్నీ ఆయన కనుసన్నల్లోనే జరుగుతున్నాయని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చెప్పుకుంటున్నారు. అధికారికంగా తెలంగాణ బాధ్యతలను ఏఐసీసీ సెక్రెటరీ మాణిక్‌రావు ఠాక్రే చూసుకుంటుండగా.. అనధికారికంగా డీకే పార్టీ శ్రేణులను నడిపిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ కాంగ్రెస్ లో ఇటీవల పొలిటికల్ సమీకరణాలు వేగంగా మారిపోయాయి. రేవంత్ టీపీసీసీ చీఫ్ గా ఉన్నా..రిమోట్ కంట్రోల్ ఇప్పుడు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేతికి వెళ్లినట్టు తెలుస్తోంది. పార్టీలో చేరికలు మొదలు కీలక నిర్ణయాల్లో డీకే ఆమోదంతో నే అమలు అవుతున్నాయి. కర్ణాటకలో పార్టీని గెలిపించిన డీకే శివకుమార్ పైన పార్టీ హైకమాండ్ కు మంచి నమ్మకం ఉండటంతో ఆయన చెప్పినట్టు ముందుకెళ్లాలని నేతలకు హుకుం జారీ అయినట్లు సమాచారం. తెలంగాణలో డీకే నిర్ణయాలే రాబోయే రోజుల్లో కీలకం కానున్నాయి.

**తెలంగాణ పై స్పెషల్ ఫోకస్**

తెలంగాణపై ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్ ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి పనిచేస్తున్నారు. మాణిక్కం ఠాకూర్ తరువాత థాక్రేకు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించిన తరువాత రాష్ట్రంలోని ప్రతీ రాజకీయ పరిణామం గురించి పార్టీ ఆరా తీస్తోంది. రేవంత్ కు సీనియర్ల సహాయ నిరాకరణ.. పార్టీలో అనైక్యత కారణంగా ఇప్పుడు కర్ణాటకలో పార్టీని గెలిపించిన డీకే శివకుమార్ కు పార్టీ తెలంగాణ బాధ్యతలను అప్పగించింది. పార్టీలో ఇప్పుడు చేరికల నుంచి ప్రచార వ్యూహాలు, పథకాల రూపకల్పన వరకు అన్నింటిని డీకే శివకుమార్ పర్యవేక్షిస్తున్నారు. డీకే శివకుమార్ ఆదేశాలతో ఇప్పటికే 300 మంది వరకు యూత్ కాంగ్రెస్ నేతల

..మిగతా 2 లో



### కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి సంతకం

## 4వేల పించన్ పైనే

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు
- త్వరలో సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం
- రూ. 2 లక్షల రుణమాఫీ ప్రకటించనున్న ప్రియాంక గాంధీ

**- తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**

తెలంగాణలో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం ఎవరైనా...తొలి సంతకం రూ. 4 వేల పింఛన్లపైనే ఉంటుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల వద్ద జాతీయ రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులకు రూ. 200 పింఛన్ ఇచ్చామని.. ఇప్పటి లెక్కలతో పోలిస్తే రూ. 4000 అవుతుందని తెలిపారు. అదే రూ. 4000 ఇస్తామని హామీ ఇచ్చామని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరైనా..

..మిగతా 2 లో

## యూసిసిని వ్యతిరేకిస్తున్నాం

- ప్రజలను చీల్చేందుకే ఈ బిల్లు
- దేశంలో భిన్నత్వంలో ఏకత్వం
- దాన్ని చెడగొట్టేందుకు బీజేపీ కుట్ర సీఎం కేసీఆర్
- ముస్లిం ప్రతినిధులతో కీలక సమావేశం

**తెలంగాణ బ్యూరో-విశాలభారతి:**

యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లుపై సీఎం కేసీఆర్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఈ బిల్లును తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తేల్చి చెప్పారు. ఈ బిల్లుపై సీఎం కేసీఆర్ వైఖరి ఏమిటని చాలా రోజులుగా ప్రశ్నలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ ఇవాళ



నోరు విప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) బిల్లును ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యతిరేకించారు. దేశంలో అభివృద్ధిని పట్టించుకోకుండా, ప్రజల్లోని వివిధ వర్గాల మధ్య కేంద్ర ప్రభుత్వం చిచ్చు పెడుతూ ఉందని,

..మిగతా 2 లో



### ఈటలకు, ఎంపీ అర్వింద్‌కు

## భద్రత పెంపు

### ఈటలకు వై ప్లస్, అర్వింద్‌కు వై

**తెలంగాణ బ్యూరో-విశాలభారతి:**

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కు కేంద్ర ప్రభుత్వం భద్రత పెంచింది. ఈటలకు వై ప్లస్ సెక్యూరిటీ, అర్వింద్ కు వై సెక్యూరిటీ కల్పించింది. ఇరువురికీ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో పాటు, సీఆర్‌పీఎఫ్ భద్రత కల్పించనుంది.ఈటల రాజేందర్‌కు బుల్లెట్ ప్రూఫ్

..మిగతా 2 లో



## రాజయ్య మారలే

- స్థాయి మరిచి విమర్శిస్తున్నారు
- కుటుంబ వ్యవస్థను అవమానించేలా వ్యాఖ్యలు
- కడియం శ్రీహరి కామెంట్స్
- రాజయ్యకు కౌంటర్స్

**- వరంగల్ బ్యూరో-విశాలభారతి:**

ఎమ్మెల్యే రాజయ్య మారతారని తాను ఎంతోకాలంగా ఆశిస్తున్నానని.. ఆయన మాత్రం మారలేదని మాజీ మంత్రి కడియం శ్రీహరి విమర్శించారు. రాజయ్య తన స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల రాజయ్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను కడియం శ్రీహరి తప్పుబట్టారు. రాజయ్యలో మార్పు వస్తుందని తాను ఆశించానని, కానీ ఆయనలో ఏ మార్పూ రాలేదని కడియం అన్నారు. రాజయ్య స్థాయి మరిచిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. భారత దేశ కుటుంబ వ్యవస్థను అవమానపర్చేలా రాజయ్య ప్రకటన ఉందని విమర్శించారు. భేషరతుగా మహిళామణులకు

..మిగతా 2 లో

# తెలంగాణపై డీకే శివకుమార్ నజర్.!

మొదటిపేజీ తరువాయి

క్షేత్ర స్థాయిలో పని ప్రారంభించారని తెలుస్తోంది. ముఖ్యంగా గెలుపు గుర్రాలుగా భావిస్తున్న నియోజకవర్గాలపై వీరు స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు సమాచారం. రహస్యంగా వీరు అన్ని జిల్లాల్లో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయన్నట్లు తెలుస్తోంది.

**భారీ వ్యూహాలతో డీకే రెడీ**

తెలంగాణ లో కాంగ్రెస్ దాదాపు పొత్తులు లేకుండానే బరిలోకి దిగనుంది. తెలంగాణలో భారీ వ్యూహాలతో డీకే శివకుమార్ రెడీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేకమైన డేటా తెప్పించుకున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కన్నడ మాట్లాడే ప్రజలపై డేటా తెప్పించుకొని వారిపై ప్రత్యేకమైన ఫోకస్ పెట్టినట్ట కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టాలనిదుకు ప్రజలు సిద్ధమయ్యారని, అయితే కేసీఆర్ అక్రమాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రణాళికాబద్ధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని డీకే తెలంగాణ నేతలకు సూచించారట. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బలంగా లేని చోట్ల అధికార పార్టీలో టికెట్లు రాని నేతలను ఆహ్వానించి టికెట్లు ఇచ్చేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రేవంత తీసుకున్న నిర్ణయాలను డీకే తో చర్చించిన తరువాతనే అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అటు ప్రియాంక గాంధీ..కేసీ వేణుగోపాల్ సైతం తెలంగాణ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. దీంతో, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జనాల్లోకి మరింత దూసుకుపోయే కీలక పరిణామాలు చోటు చేసుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి సంతకం

# 4వేల పించన్ పైనే

మొదటిపేజీ తరువాయి

మొదటి సంతకం దానిపైనే చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే కొల్లాపూర్ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ వచ్చి.. బీసీ డిక్లరేషన్, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, రూ. 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతుందని ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యేల అతి పెద్ద కాన్వాయ్‌లు తీసేస్తే.. ఈ పథకాలన్నీ అమలు చేయడం కష్టమేమీ కాదన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకే హైదరాబాద్ ఓఆర్ఆర్.. గౌరెల్లి నుంచి వలిగొండ మీదుగా తిరుమలగిరి, భద్రాచలం వరకు రూ. 2,200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జాతీయ రహదారి.. మొదటి విడతలో వలిగొండ నుంచి తిరుమలగిరి వరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి కేటీఆర్ ఇటీవల తిరుమలగిరిలో జరిగిన ఓ సభలో మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 6,100 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని.. అందులో ఈ జాతీయ రహదారులు తామే వేయించామని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్థానిక ఎంపీల అభ్యర్థన మేరకు జాతీయ రహదారులు వేయిస్తుందని.. కేటీఆర్ విషయం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు.



# యూసిసిని వ్యతిరేకిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

తాజాగా యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో మళ్లీ దేశ ప్రజలను విడగొట్టడానికే మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. మన దేశంలో విభిన్న ప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి ఉన్నాయని, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా ఉందని అన్నారు. అలాంటి భారత ప్రజల ఐక్యతను చీల్చడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తామని అన్నారు. అందులో భాగంగానే యూనిఫాం సివిల్ కోడ్ బిల్లును వ్యతిరేకిస్తున్నామని కేసీఆర్ తేల్చి చెప్పారు. సోమవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సయిఫుల్లా రెహ్మాని ఆధ్వర్యంలో బోర్డు కార్యవర్గం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఈ భేటీలో ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు మహమూద్ అలీ, కేటీఆర్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. యూసీసీ బిల్లు తీసుకురావడంలో దురుద్దేశం ఉందని అన్నారు. దేశంలో ఎన్నో సమస్యలు పెండింగ్ లో ఉండగా, ఇప్పుడు ఈ బిల్లు తేవడం ఎందుకని ప్రశ్నించారు. గత 9 ఏళ్లుగా దేశ ప్రజల అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. అవసరమైన వాటిని పట్టించుకోకుండా ప్రజల్ని రెచ్చగొట్టి అనవసరమైన గొడవలు పెట్టడం, రాజకీయ పబ్బం గడుపుకోవడం బీజేపీకి అలవాటుగా మారిందని అన్నారు. తాజాగా యూసీసీ అంటూ మరోసారి విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారని కేసీఆర్ విమర్శించారు.యూసీసీ బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటు హిందూ మతంలో ఉన్న ప్రజలు అయోమయానికి గురవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ ప్రజల అస్థిత్వానికి వారి తరతరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు బీజేపీ ప్రభుత్వం గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ బిల్లును వ్యతిరేకించాలని కోరారు. తద్వారా దేశ ఐక్యతకు పాటు పడాలని కోరుతున్నట్లుగా చెప్పారు. అందుకే బీజేపీ తీసుకోవాలనుకుంటున్న యూసీసీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కేసీఆర్ అన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో తాము బిల్లుకు వ్యతిరేకిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి పార్లమెంటు ఉభయ సభల్లో చేపట్టే కార్యాచరణకు రంగం సిద్ధం చేసుకోవాలని పార్లమెంటరీ పార్టీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వర్ రావులకు సీఎం కేసీఆర్ సూచించారు. అంతే కాకుండా భావ సారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుపోతామని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడతామని చెప్పారు.

## ఈటలకు, ఎంపీ అర్వింద్‌కు

# భద్రత పెంపు

మొదటిపేజీ తరువాయి

వాహనంతో పాటు 11 మందితో కూడిన సెక్యురిటీని కల్పించనుంది. ఎంపీ అరవింద్‌కు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు 8 మంది సీఆర్‌పీఎఫ్ బలగాలను కేటాయించింది. ఇటీవల ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తనకు ప్రాణహాని ఉందని సంచలన ప్రకటన చేశారు. ఈటల భార్య జమున ప్రెస్‌మీట్ పెట్టి మరీ, ఈటలను చంపేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రూ.20 కోట్లతో సుపారీ ఇచ్చినట్లు ఆరోపించింది. జమున ఆరోపణలను ఈటల రూఢీ చేశారు కూడా. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి ఈటల భద్రతపై ఆరా తీసింది. రాష్ట్ర ప్రభుత్వం భద్రత విషయంలో నిర్ణయం తీసుకునేలోపే, కేంద్రం వై ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తూ ముందుకు వచ్చింది. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై గతంలో దాడి జరిగింది. బీఆర్ఎస్ నేతలు దాడి చేసినట్లు ఎంపీ అరవింద్ అప్పట్లో ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య నెలకొన్న రాజకీయ వైరం కారణంగా ఈ దాడి జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈటలతో పాటు ఎంపీ అరవింద్‌కూ భద్రతను పెంచుతూ కేంద్రం హోం శాఖ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ ఢీ అంటే ఢీ అని తలపడుతున్న నేపథ్యంలో బీజేపీ నేతలకు కేంద్రం భద్రత కల్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భద్రత విషయంలో చొరవ చూపలేదని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆ వైఫల్యాన్ని ఎత్తిచూపేందుకే కేంద్రం ఒకడుగు ముందుకు వేసి భద్రతను పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు నాయకత్వ మార్పుతో కొత్త జోష్‌లో ఉన్న బీజేపీ మరింత దూకుడుగా అధికార బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఈటల, అరవింద్‌కు భద్రత పెంపు ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బీఆర్ఎస్‌కు షాక్

- భూ కేటాయింపుపై హైకోర్టులో పిల్
- రూ. 50 కోట్ల భూమిని రూ. 3.41 కోట్లకే కేటాయించారని ఆరోపణ
- పిటిషన్ వేసిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్




**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:** బీఆర్ఎస్‌కు భూకేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ ధాఖలు చేసింది. కోకాపేటలో ఖరీదైన భూమిని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయం కోసం కేటాయించారని తెలిపింది. రూ.50 కోట్ల విలువైన భూమిని రూ.3.41 కోట్లకే కేటాయించారని పేర్కొంది. ఐదు రోజుల్లోనే కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారన్న ఎఫ్‌జీజీ.. భూకేటాయింపు డాక్యుమెంట్లన్నీ రహస్యంగా పెట్టారని వివరించింది. శిక్షణ, ఎక్సలెన్స్ కేంద్రం పేరిట బీఆర్ఎస్ భూమి పొందిందని అన్నారు. బీఆర్ఎస్‌కు బంజారాహిల్స్‌లో పార్టీ కార్యాలయం ఉన్నప్పటికీ మళ్లీ భూమి కేటాయించారని.. వెంటనే ఈ భూ కేటాయింపు జీవోను రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. కోకాపేటలో నిర్మాణ పనులు జరపకుండా స్టే ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టును కోరింది. ఇటీవలే కోకాపేటలో బీఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేసిన విషయం తెలిసిందే. పార్టీ నాయకులకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ పేరుతో భారత్ రాష్ట్ర సమితి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. కాగా, పార్టీ నాయకులకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం కోకాపేటలోని 239, 240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బీఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు. బీఆర్ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అన్ని రకాల అనుమతులు లభించినట్లు సమాచారం. పార్టీ నేతలు, శ్రేణులకు శిక్షణ ఇవ్వడం, వసతి సౌకర్యం, గ్రంథాలయాలు, సెమినార్ హాల్స్ ఉండేలా ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కానీ ఇప్పుడు తాజాగా బీఆర్ఎస్ భూకేటాయింపును రద్దు చేయాలని హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది.

# జగన్ రెడ్డి చదువు ఫేక్...బతుకు ఫేక్

**- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**ఆంధ్రప్రదేశ్ విశాలభారతి:** జగన్ రెడ్డి చదువు ఫేక్. బతుకు ఫేక్. పెట్టిన పార్టీ ఫేక్. ఇచ్చిన హామీలు ఫేక్. మొత్తం పాలనే ఫేక్. ప్రతీ ఏటా జనవరి 1న జాబ్ కేలండర్ ఇస్తానని నిరుద్యోగుల్ని నిండా ముంచాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. వారంలోగా సీపీఎస్ రద్దు అని ఉద్యోగుల్ని వంచించాడు. 2021లో పోలవరం పూర్తి చేస్తానంటూ ప్రజల్ని మోసగించాడు. మద్యనిషేధం చేస్తానని గద్దెనెక్కి ప్రాణాంతక మద్యం అమ్ముతూ మహిళల తాళిబొట్లు తెంపేస్తున్నాడు. చివరికి తన మోసపు హామీలకి తండ్రిని సాక్షిగా పెట్టిన దుర్మార్గుడు సైకో జగన్. తన తండ్రి జయంతి రోజైన 2023 జూలై8 నాటికి అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల పింఛను రూ.3000 చేస్తామని నిండుసభలో ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చి నిస్సహాయులైన పింఛనర్లని వంచించాడు సైకో జగన్. జనం నిన్నెందుకు నమ్మాలి జగన్? అని ప్రశ్నించారు.

**డ్రెయిన్లను కూడా వదలని వైసీపీ బకాసురులు**

రాష్ట్రంలో వైసిపి దొంగలు కబ్జాకు కాదేది అనర్హమంటూ యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. కొండలు, గుట్టలు, శ్మశానాలు, డ్రెయిన్లను సైతం వదలకుండా మింగేస్తున్నారు. ఇది కావలి నియోజకవర్గం ఆములదిన్నె బిట్ 2 పరిధిలో రోడ్డు వెంట ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరుడు కాటా శ్రీనివాసరెడ్డి కొండపి డ్రెయిన్ ను పూడ్చేసి వేసిన లే అవుట్. రోడ్డును ఆనుకొని 15ఎకరాల డ్రెయిన్ ను ఆక్రమించడమేగాక 5 తూములను కూడా పూడ్చేశారు. ఫలితంగా రైతుల పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఎవరు ఏమైపోయినా ఫర్వాలేదు, తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండాలన్న జగన్ రెడ్డి గారి సిద్ధాంతాన్నే ఆయన సామంతరాజులు ఫాలో అవుతున్నారు. తమకు లైవ్ లో నరకం చూపిస్తున్న జెగ్యాంగ్ కు చుక్కలు చూపించేందుకు జనం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు.

# జనసేనానికి నోటీసులు

- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు
- చర్యలు తీసుకున్న మహిళా కమిషన్



**ఏపి బ్యూరోవిశాలభారతి:** జనసేనాని పవన్ కల్యాణ్‌కు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయి. ఆయనకు తాజాగా మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. మహిళలపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకున్నది.

రాష్ట్రంలో మహిళలు కనిపించకుండా పోతున్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయంలో పవన్‌కు నోటీసులు జారీ చేసింది. వివరాలు తెలిపిన కేంద్ర అధికారి ఎవరో చెప్పాలని రాష్ట్ర మహిళా కమిషన్ డిమాండ్ చేసింది. పది రోజుల్లోపు దీనిపై సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పవన్‌ను ఆదేశించింది. లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సోమవారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌కు నోటీసులు ఇచ్చిన విషయం వెల్లడించారు. దీనిపై మహిళా కమిషన్‌కు వలంటీర్ల నుంచి ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయని ఆమె తెలిపారు. పవన్ చెబుతున్నట్టుగా తప్పిపోయిన మహిళల వివరాలు ఇవ్వాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం ఏలూరులో నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళల అదృశ్యాలకు వలంటీర్లే కారణమని, వైఎస్సార్‌సీపీ పాలనలో అదృశ్యమైన 30 వేల మందిలో 14 వేల మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందనే అనుమానం కలుగుతోందని చెప్పారు. పవన్ కళ్యాణ్ ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. యువత చెడిపోవడానికి పవన్ సినిమాలే కారణమని ఈ సందర్భంగా ఆమె మండిపడ్డారు.

# పేదలకు విద్యను దూరం చేసే కుట్ర

-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్*



**కాగజ్ నగర్‌విశాల భారతి:** వేలాదిమంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించిన సిర్పూర్ పేపర్ మిల్ (ఎస్పీఎం) బాల భారతి పాఠశాల ఆధిపత్య పాలకుల నిర్లక్ష్యంతో దీనావస్థలో ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాగజ్ నగర్ పట్టణంలోని బాల భారతి పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బాల భారతి పాఠశాలపై ఆధిపత్య పాలకులు శీతకన్ను వహిస్తున్నారని అన్నారు. 1960లో ఏర్పాటైన బాలభారతి పాఠశాలలో నాణ్యమైన విద్య,మౌలిక సదుపాయాలు సమకూర్చాల్సిన సిర్పూర్ పేపర్ మిల్ (ఎస్పీఎం) యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. పేద విద్యార్థులు చదివే పాఠశాలపై ఎస్పీఎం యాజమాన్యం దౌర్జన్యాలు, దురాగాతలకు వందల మంది విద్యార్థులు బలవుతున్నారన్నారు. కనీసం పాఠశాలకు కరెంట్,నీళ్లు బందు చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని బయో గ్రాంతులకు గురిచేస్తున్నారన్నారని అన్నారు. వేల కోట్లు విలువచేసే పాఠశాల స్థలాన్ని అక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి,కోట్ల రూపాయలకు విక్రయించాలనే ఉద్దేశంతో ఎస్పీఎం యాజమాన్యం కుట్రలు పన్నుతోందని విమర్శించారు.దీని వెనుక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హస్తముందని ఆరోపించారు. మున్సిపాలిటీ నిధులతో రూ.50 లక్షలు ఖర్చుచేసి వేసిన రోడ్డును ఎస్పీఎం యాజమాన్యం ఆక్రమించి, ప్రహరీ గోడ నిర్మించి మూసివేశారని అన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే,జేకే యాజమాన్యంతో కుమ్మక్కై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాగజ్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలకు సరిపడ నిధులు లేక వెలవెలబోతుందని అన్నారు. బాలభారతి ఎడ్యుకేషన్ సొసైటీపై ఎస్పీఎం కంపెనీ యాజమాన్యం దౌర్జన్యం చేస్తుందని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య లేకపోవడంతోనే చాలామంది చదువులేకనే దురాగతలకు గురవుతున్నారన్నారు.

**అందవెల్లి వంతెనను పరిశీలించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు**

ఇసుక అక్రమ రవాణాతోనే పెద్దవాగుపై నిర్మించిన అందవెల్లి వంతెన కూలిపోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని అందవెల్లి వంతెన నిర్మాణ పనులను బీఎస్పీ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన బ్రిడ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అందవెల్లి వంతెన కూలిపోవడానికి ప్రధాన కారణం స్థానిక ఎమ్మెల్యే అనుచరులు,ఇసుక దొంగలేనని ఆరోపించారు.వంతెన పిల్లర్ల వద్దే తవ్వకాలు చేసి ఇసుకను అక్రమరవాణా చేయడంతోనే కుంగిపోయి బ్రిడ్జి కూలిందన్నారు. అందవెల్లి వంతెనను పూర్తి చేయడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు.పెద్దవాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో దాటాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ అవినీతితో రాష్ట్రంలో పాలన పడకేసిందని ఆరోపించారు. కోట్ల రూపాయలు ఖర్చుచేసి, నిర్మించిన వంతెన కుప్పకూలిపోయిందన్నారు. అత్యవసర వైద్యసేవలందక ప్రాణాలు పోయే దుస్థితి ఏర్పడిందన్నారు.గతేడాది పెద్దవాగు వరద ఉధృతికి కూలిపోయిన అందవెల్లి వంతెనతో కాగజ్ నగర్‌దహిగాం మండలాల మధ్య సుమారు 70 గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫామ్ హౌస్‌కు మాత్రం 80 ఫీట్ల అద్దంలాంటి రోడ్డు వేసుకున్నారని ఆరోపించారు.వెంటనే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయాలని చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ అధ్యక్షులు రాం ప్రసాద్,దుర్గం ప్రవీణ్,సోయం చిన్నయ్య,మహిళా నాయకురాలు లీలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య మారలే

మొదటిపేజీ తరువాయి

క్షమాపణలు చెప్పాలని, ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ చదువు చదివి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. "నా తల్లి బీసీ, నా తండ్రి ఎస్సీ. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం నేను ఎస్సీ అవుతా. తండ్రి కులమే పిల్లలకు వస్తుందని సుప్రీంకోర్టు తీర్పులో ఉంది. నా తర్వాత నా బిడ్డ ఎస్సీనే అవుతుంది. నా బిడ్డ మతాంతర వివాహం చేసుకుంటే, నా బిడ్డకు పుట్టే పిల్లలకు ఆ తండ్రి కులం వర్తిస్తుంది. కానీ, నా బిడ్డకు నా కులమే ఉంటుంది. ఈ మాత్రం న్యాయసూత్రాలు రాజయ్యకు తెలియవా?" అని కడియం శ్రీహరి మాట్లాడారు.



## మరోసారి పెద్ద మనస్సు చాటుకున్న హిమాన్షు ..

హైదరాబాద్‌విశాల భారతి: సీఎం కేసీఆర్ మనవడు.. మంత్రి కేటీఆర్ తనయుడు హిమాన్షు పెద్ద మనస్సును చాటుకున్నాడు. ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని.. సుమారు కోటి రూపాయలు వెచ్చించి కార్పోరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాడు. హిమాన్షు జన్మదినమైన ఈ నెల 12న విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ పాఠశాలను ప్రారంభించనున్నారు. హిమాన్షు ఖాజాగూడలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివే సమయంలో.. గచ్చిబౌలిలోని కేశవనగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించేవారు. ఈ క్రమంలోనే పాఠశాలను అభివృద్ధి చేయాలని నిశ్చయించుకొని.. దీనిని దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగా స్కూల్ అభివృద్ధి కోసం సుమారు కోటి రూపాయల వరకు ఖర్చు చేసి అత్యాధునికంగా తీర్చిదిద్దారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు యాదవ్ తెలిపారు. హిమాన్షు సమకూర్చిన నిధులతో విద్యార్థులకు బెంచీలు, బాలబాలికల మరుగుదొడ్ల నిర్మాణం, డైనింగ్ గది నిర్మించి ఆట స్థలాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. దీనిని హిమాన్షు పుట్టిన రోజున విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు ఎంపీ, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభిస్తారని ఆయన వివరించారు.



## కిషన్ రెడ్డి తో సంగప్ప భేటీ

**హైదరాబాద్‌విశాల భారతి:** రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన గంగాపురం కిషన్ రెడ్డి ని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం లో బిజెపి అధికారం లోకి రావడం ఖాయం అని సంగప్ప అన్నారు. సోమవారం నాడు బిజెపి రాష్ట్ర కార్యాలయం లో కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశం లోనూ, అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధుల తో జరిగిన ప్రత్యేక భేటీలో సంగప్ప పాల్గొన్నారు. బిజెపి పై బీఆర్ఎస్, కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కిషన్ రెడ్డి చెప్పినట్లు సంగప్ప పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలకి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- పార్టీలకతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు
- దేశానికి కేసీఆర్ నాయకత్వం అవసరం - ఎమ్మెల్యే భగత్
- బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హాలియ-విశాలభారతి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మాడుగులపల్లి మండలం లోని నారాయణపురం, మాచినపల్లి గ్రామాలకు చెందిన నలుగురు వార్డు మెంబర్లతో సహా 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించిన నాటి నుండి పేదరికంలో ఉన్న వారి కోసం ప్రతి ఒక్క కుటుంబానికి ఆదుకోవాలని తీసుకొచ్చిన పథకాల వల్లనే రాష్ట్రం అభివృద్ధి లో ముందంజలో ఉందని అన్నారు. కుల మతాలకు, పార్టీలకి అతీతంగా సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చేశారని, ఎస్సీ లకి దళిత బంధు, బిసి లకి కులవృత్తుల ఋణాలు ఇచ్చి అందరినీ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. దేశంలోని పేదల బ్రతుకులు మారాలంటే దేశ రాజధానిలో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరాలని అన్నారు. దేశానికి కేసీఆర్ సేవలు అవసరమని అన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మేము సైతం కెసిఆర్ వెంటే నడుస్తామని పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాచనపల్లి, నారాయణపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు కొండేటి శ్రీనివాస్, గన్నేపాక మహేష్, అల్లం పెల్లి సైదులు, మామిడి జానయ్య మరియ నాయకులు, కార్యకర్తలు తదితరులు పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశం ,మాడుగుల పల్లి మండల నాయకుడు పగిళ్ల సైదులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పిచ్చిరెడ్డి, ధర్మాపురం సర్పంచ్ యాదగిరి రెడ్డి, కన్నేకల్ సర్పంచ్ కాటేపల్లి వెంకన్న గౌడ్, నారాయణపురం సర్పంచ్ ఆవుల అనిత వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



## మిషన్ భగీరథ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీలోని 12 వార్డ్ శివాజీ నగర్ లో మిషన్ భగీరథ సిసి రోడ్ నిర్మాణ పనులను(గుంతలు పూడ్చుట) మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. అక్కడున్న కాంట్రాక్టర్ తో పనిలో నాణ్యత పాటించాలని రోడ్డు మధ్యలో కట్టలా లేకుండా సమానంగా సిసి రోడ్డు పోయాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మేండే సైదులు, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, గంట్ల శ్రీనివాస్ రెడ్డి,గండమల్ల శంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యంలో కాంట్రాక్టు ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తాం

- దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి



**సుల్తానాబాద్ విశాలభారతి:** సుల్తానాబాద్ పట్టణం మార్కెట్ రోడ్ లోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి 6,7వ వార్డ్ లో 20వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. దాసరి ఉష మాట్లాడుతూ.. సుల్తానాబాద్ పట్టణంలో కనీసం పని చేసుకుందామన్న కూలి లేని పరిస్థితి ఉందని, మహిళలు గోదాములలో హమాలీలుగా పనిచేస్తున్నారని, రానున్న బహుజన రాజ్యంలో మహిళలకు ఇంట్లోనే ఉండి పని చేసుకునే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని తెలిపారు. యువకులకు, రైతులు, కూలీలు, నిరుద్యోగులు జీవితాలు బాగుపడాలంటే కేవలం ఏనుగు గుర్తు మాత్రమేనని, విద్య, వైద్యం, ఉద్యోగం, ఇల్లు, భూమి, రేషన్, పెన్షన్, నీళ్లు, డ్రైనేజీ, రోడ్లు లభిస్తాయని, బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మన జీవితాల్లో మార్పు కోసం అత్యున్నతమైన ఉద్యోగానికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆమదాల అరుణ, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, నాయకులు కుమ్మరి కుంట రవికుమార్, సిపెల్లి కొమురయ్య, కొర్రె కిరణ్, బివిఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, స్థానికులు ప్రదీప్, బివిఫ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## విధి రాతను మార్చేది విద్య ఒక్కటే

-బుర్రా సుధారాణి పుల్లారెడ్డి



**అనంతగిరివిశాలభారతి:** బివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్రా సుధారాణి పుల్లారెడ్డి సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న గోండ్రియల,శాంతినగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పేద ప్రజలకు అండగా వివిధ రంగాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ వాటిని గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేయలేదన్నారు.ప్రస్తుతం విద్యా,వైద్య రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో వివిధ రంగాల్లో వారికి చేయూతను అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఫౌండేషన్ కారకులు బుర్రా వెంకటరెడ్డి ప్రేరణతోనే కుటుంబ సభ్యుల ఆలోచనతో పుట్టిన సేవా సంస్థనే బి.వి.ఆర్ ఫౌండేషన్ అని ఆయన ఆశయాలను ఆలోచనలను ఈ ఫౌండేషన్ ద్వారా వాటికి అమలు జరిగేటట్లు తమ వంతు ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.బివిఆర్ ఫౌండేషన్ను ముందుకు తీసుకెళ్లడంలో ఫౌండేషన్ సభ్యులైన బుర్రా రాఘవరెడ్డి,నరసింహారెడ్డి,గోవిందరెడ్డి,బస్విరెడ్డి ,ప్రమోద్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు,కుల మతాలకు అతీతంగా తమ ఫౌండేషన్ తరపున పేద ప్రజలకు సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. విధి రాతను మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉందని అలాంటి విద్యలో విద్యార్థుల ప్రజ్వల భవిష్యత్తుకు దోహద పడే విధంగా చేయూతని అందించడమే బి.వి.ఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని వారి తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు ,వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రెండో విడత గొర్రెల పంపిణీ

**అనంతగిరి విశాలభారతి:** ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తుందని ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఆరు యూనిట్ల గొర్రెలు గ్రామానికి మంజూరైనట్లు ఆయన తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, స్థానిక జడ్పిటిసి కొనతం ఉమా, గ్రామ సర్పంచ్ కొమ్మరి గురవయ్య, జిల్లా పశు వైద్యాధికారి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పశు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల్ని ఆధునీకరించే అద్భుత ఆవిష్కరణలను అందించాలి



**మునగాల విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో బీసీలకు, ఎంబీసీలకు లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టి చేతివృత్తుల వారికి గొప్ప సహాయాన్ని అందిస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. చేతివృత్తులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు ముందుకు రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా సకల వృత్తుల్ని కూడా ఆధునీకరించుకుని పునర్నిర్మించుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. మునగాల మండల కేంద్రంలో ఉప్పల యుగంధర్ రెడ్డి నివాసంలో సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ బహుజనుల కోసం ఇంతగా సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో మరెవ్వరు లేరన్నారు. ఇప్పటికే గౌడకులస్తులకు చెట్టుపై నుంచి పడి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5 లక్షల రూపాయలు వెంటనే ఇస్తున్నారని, నీరాను నిలువ చేసి ఆ వృత్తికి సహాయపడుతున్నారన్నారు. చేనేతకార్మికులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత వారికి సంపూర్ణ సహకారం అందించి ఆ వృత్తిని ఆధునీకరించారని తెలిపారు. దీనిద్వారా రాష్ట్రంలో చేనేతకార్మికుల ఆత్మహత్యలు పూర్తిగా లేకుండా పోయాయని పేర్కొన్నారు. యాదవ వృత్తిలో కొనసాగుతున్న వారికి గొర్రెలు మేకలను అందించి వారికి అండగా నిలిచారని చెప్పారు. దీనిద్వారా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తులు భారీగా పెరిగాయని తెలిపారు. ముదిరాజు కులస్తులకు చెరువుల్లో చేపలు ఉచితంగా పంపిణీ చేయడంతో పల్లెకారుల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. మానవ వనరులను ఉపయోగించుకుని నూతన పరిశోధనలు జరిపి ఉత్పత్తులు పెంచుకోవాలన్న స్పృహతోనే ముఖ్యమంత్రి సబ్బండ వర్ణాల సకల వృత్తులకు అండగా నిలిచారన్నారు. మానవ శక్తిని ఆర్థిక సంపదగా మార్చుకోవడం వల్లనే మనం ప్రగతిబాటలో నడవగలమన్న కేసీఆర్ దృక్పథానికి సాంకేతిక రంగాలు, ఇంజనీరింగ్ కళాశాలలు తోడ్పాటు అందించాలని కోరారు. ప్రతిభ ఉన్న ఇంజనీరింగ్ విద్యర్థుల్ని ప్రోత్సహిస్తే చేతివృత్తుల్నే ఆధునీకరించే అద్భుత ఆవిష్కరణలను అందించగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మునగాల మండల బీ ఆర్ ఎస్ నాయకులు ఉప్పల యుగంధర్ రెడ్డి, కేఆర్ఆర్ కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, సామాజిక కార్యకర్త చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులను బెదిరిస్తే సహించేదే లేదు

- సిఐటియు మండల అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న

**శాలిగౌరారంవిశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో 5వరోజు నిరవదిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిఐటియు మండల అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న మద్దతు ప్రకటించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను బెదిరిస్తే సహించేదే లేదని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు అండగా సీఐటీయూ ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## నరేందర్ ని పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక విలేకరి పెద్ది నరేందర్ తండ్రి పెద్ది బాలరాజ్ ఇటీవలే ఆనారోగ్యంతో మరణించారు. సోమవారం రోజు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి ఇంటికెళ్ళి బాలరాజ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి నరేందర్ ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆదిమల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మెండే సైదులు, గుండెబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య, సిలివెరు శేఖర్ తదితరులు ఉన్నారు.



## గ్రీవేన్స్ లో పలుఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ యస్.పి కె.ఆర్.కె ప్రసాద రావు

**నల్లగొండ విశాలభారతి:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారు లతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్.పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## మిషన్ భగీరథ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల మున్సిపాలిటీలోని 12 వార్డ్ శివాజీ నగర్ లో మిషన్ భగీరథ సిసి రోడ్ నిర్మాణ పనులను(గుంతలు పూడ్చుట) మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. అక్కడున్న కాంట్రాక్టర్ తో పనిలో నాణ్యత పాటించాలని రోడ్డు మధ్యలో కట్టలా లేకుండా సమానంగా సిసి రోడ్డు పోయాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మేండే సైదులు, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, గంట్ల శ్రీనివాస్ రెడ్డి,గండమల్ల శంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి

**నడిగూడెంవిశాలభారతి:**గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్, ఎంపీడీవో ఎం ఎర్రయ్యలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు పరసి ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని చేస్తున్న సమ్మెను ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. ఆరవ రోజు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దేవబత్తిని వెంకట నరసయ్య, సర్పంచులు వట్టికూటి చంద్రయ్య పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి మొక్కా లక్ష్మీ వీణ బిక్షపతి యాతాకుల వీరస్వామి, బెల్లంకొండ హనుమయ్య, గంధ మల్ల స్వరూప వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, వల్లపురం ఉపసర్పంచ్ తీగూరి ప్రమీల సంజీవరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, సిఐటియు మండల అధ్యక్షులు నాగరాజు తదితరులు సంఘీభావం తెలిపారు...



## 'ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడండి'

**తుర్కయంజాల్విశాలభారతి:** :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లోని తొర్రూరు రోడ్డులో నల్లాల బావిని, పంచాయతీ బోరు ఉన్న స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా షెడ్డు నిర్మించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పురపాలక కమిషనర్ సాబేర్ అలీకి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ సంబంధిత స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు, రూము నిర్మించారని వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇంజాపూర్‌లోని పలు కాలనీల డ్రైనేజీ అంతా ఇదే స్థలం మీదుగా కిందకు పారుతుందని, ఇప్పుడు ఆ స్థలాన్ని కబ్జా చేయడంతో మొత్తం జాం అయిపోతోందని ఆరోపించారు. కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ అధికారులు స్వాధీన పరుచుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఎం.నర్సింహ, చంద్రయ్య, నర్సిరెడ్డి, బి.రమేష్, కె.కృష్ణ, బి.నగేశ్ యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'కార్మికులకు కనీస వేతనాలు అమలు పరచాలి'

**ఇబ్రహీంపట్నం విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ డిమాండ్ చేశారు. ఈనెల 12 నుంచి జరపతలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి, ఎమ్మార్వో ఆఫీసు ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఎనిమిది నెలలుగా మెస్ చార్జీలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాకపోవడం వల్ల కార్మికులు అప్పులు తెచ్చి అన్నం వడ్డిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమ్మెను విఫలం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పాతవాళ్లను తీసి కొత్తవారిని నియమించుకునేలా చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.సత్యనారాయణ, కనకయ్య, రమాదేవి, నిర్మల, లక్ష్మమ్మ, మంజుల, నాగరాణి, రంగమ్మ, స్వరూప, అలివేలు, మంగమ్మ, లలిత పాల్గొన్నారు.




## లింబాద్రి గుట్టపై పూజలు చేసిన జిల్లా సహకార బ్యాంక్ సిబ్బంది

**బాల్కొండ-విశాలభారతి:**

నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ శ్రీ లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్,డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్,భీమ్‌గల్ బ్రాంచ్ మేనేజర్లు కాళిదాస్,నితిన్,సూపర్వైసర్ హరీష్ దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు నంబి పార్థసారథి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.స్వామి వారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ ప్రత్యేకత గురుంచి వివరించారు.





## డిఫెన్స్ ఆఫీసర్ భూమిని కాజేసే ప్రయత్నం

- ఎంపీపీ భర్త బీఆర్ఎస్ లీడర్ భయబ్రాంతులకు గురిచేస్తున్నడని ఆరోపణ
- సోషల్ మీడియాలో వైరల్

**నర్సింహులపేటవిశాలభారతి:**తన భూమిని ఎంపీపీ భర్త కాజేసే ప్రయత్నం చేస్తున్నట్లు డిఫెన్స్ ఆఫీసర్ ఆరోపించాడు. మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం వంతడపల గ్రామ శివారులో బానోత్ ఫుల్ సింగ్ గత 2005లో 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. ఐతే దీనిలోని 1.39 ఎకరాల భూమిని స్థానిక ఎంపీపీ భర్త బీఆర్ఎస్ లీడర్ టేకుల యాదగిరిరెడ్డి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడని తాను విశాఖపట్నం డ్యూటీలో ఉండగా యాదగిరిరెడ్డిపై దాడి చేసినట్లు చెబుతూ తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి కోర్టు నుండి స్టే తీసుకువచ్చి తనపై అక్రమ కేసులు బనాయిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.సీఎం కేసీఆర్ స్పందించి గిరిజన ఉద్యోగి అయిన తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## పిర్యాదుదారుల సమస్యలపై వేగంగా స్పందించాలి

- యస్.పి రాజేంద్రప్రసాద్
- మహిళలను గౌరవించాలి
- గ్రీవెన్స్ డే లో పిర్యాధులని పరిశీలించిన యస్.పి




**సూర్యాపేటవిశాలభారతి:** ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని జిల్లా యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ అన్నారు. గ్రీవెన్స్ డే లో 13 ఫిర్యాదులు రాగా ప్రతి ఫిర్యాదు దారుతో యస్.పి మాట్లాడి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యలపై వేగంగా స్పందించాలని వారికి భరోసా కల్పించాలని సిబ్బందికి తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, మహిళా సంబంధిత కేసుల్లో శిక్షల శాతం జరిగిందని, చట్టాలు బలోపేతం చేయబడ్డాయని తెలిపారు. మహిళల పట్ల విద్యార్థినిల పట్ల గౌరవంగా నడుచుకోవాలని ఆకతాయి పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- మండల పరిషత్ అధ్యక్షురాలు.
- యాతాకుల జ్యోతి మధుబాబు.




**నడిగూడెంవిశాలభారతి;** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని మండలంలోని ప్రజాప్రతినిధులకు,అధికారులకు సూచించారు. అధికారులు ప్రగతి నివేదికలతోనే సరిపెట్టకుండా గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.సర్వసభ్య సమావేశానికి గైరాజరైన అధికారులపై చర్యలు నిమిత్తమై జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో ఎం ఎర్రయ్య సర్పంచుల ఫోరం అధ్యక్షులు దేవబత్తిని వెంకట నరసయ్య, ఎంపీఓ వై లింగారెడ్డి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ.



**నూతనకల్‌విశాలభారతి:**విద్యరంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల , ఇంటర్ కళాశాల బంద్కు పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనకల్ మండలం కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పిడిఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేటు, కార్పోరేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తుంది.లక్షల రూపాయల ఫీజులు దోపిడీ ప్రవేటు ,కార్పోరేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రైవేటు ,కార్పోరేట్ ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతులు లేకుండా నడిపిస్తున్నటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని ,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు, డిఈఓ, డిప్యూటీ డీ ఈ ఓ ,ఎం ఈ ఓ పోస్టులను భర్తీ చేసి,విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు ఇచ్చి, హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పాల మనోహర్, వినయ్,నాగరాజు ,సాయి ,తరుణ్ ,చంద్రశేఖర్, భరత్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు




**మోతెవిశాలభారతి:**గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో భాగంగా 5వ రోజు దీక్ష నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుంది తప్ప వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతన చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుని కుటుంబానికి ఈ ఎఫ్ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనునిత్యం వీధులన్నీ శుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు సిఐటియు సీనియర్ నాయకులు గుంట గాని యేసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కిన్నెర పోతయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా, తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర , మండల నాయకులు జలగం తిరుపతయ్య, తుమ్మ కొమ్మ అక్కులు, నాగరాజు, కుర్ర ఎల్లయ్య, ఉపేందర్, పొడ పంగ లక్ష్మీనారాయణ, నాగమణి, ఎల్లమ్మ, సంతోష్, గురవయ్య, స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డీఎస్ రవిచంద్ర బర్త్ డే వేడుకలు

**నర్సింహులపేటవిశాలభారతి:**డోర్నకల్ నియోజకవర్గ యువజన నాయకులు డీఎస్ రవిచంద్ర బర్త్ డే వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రైతుబంధు జిల్లా మెంబర్ తోట సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్లంపేటలోని ఆఫీసులో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జటోత్ దేవేందర్,స్థానిక సర్పంచ్ వేముల రజితరాంరెడ్డి,లీడర్లు గౌని భిక్షం, బండి రమేష్,వీరరెడ్డి,డోనికేన రామన్న, శ్రీశైలం,జగదీశ్వర్, సురేష్,విక్రమ్,రవి పాల్గొన్నారు.



### అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు

## మంత్రి వేముల భరోసా

**బాల్కొండవిశాలభారతి:**బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పచ్చలనడుకుడ గ్రామానికి చెందిన జి.రూప కడుపునొప్పి సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది.ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు మంత్రి వేముల లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి కాపీని కుటుంబ సభ్యులకు అందజేశారు.నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు లక్ష రూపాయల ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారని వారి మేలు మర్చిపోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.



## కేజివిల్ ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్సై

**బాల్కొండవిశాలభారతి:**వేల్పూర్ మండలం వెంకటాపూర్,కొత్తపల్లి గ్రామాలకి చెందిన ఇద్దరు వ్యక్తులు నిర్లక్ష్యంగా కేజీవిల్ ట్రాక్టర్లను ఎటువంటి పట్టీలు లేకుండా బీటీ రోడ్డుపై నడపడంతో వాటిని సోమవారం సీజ్ చేసినట్లు ఎస్సై వినయ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కేజీవిల్ ట్రాక్టర్లు రోడ్డుపై నడపడం వల్ల రోడ్డు కొన్ని రోజులకే పాడవుతుందని అన్నారు.ఎవరైనా రోడ్డుపై ఇలాంటి వాహనాలను నడిపించినట్లు అయితే తమకు సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై వినయ్ తెలిపారు.



## జాన్ బీ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఎండి జాన్ భీ విద్యుత్ షాక్ కి గురై మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జాన్ భీ ఆర్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి.కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, బెల్లీ సైదులు తదితరులు నివాళులర్పించారు.



# గుండెపోటుతో తహసీల్దార్ మృతి.

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్.**

**నిజామాబాద్ బ్యూరో, విశాలాభారతి:** కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ మెతుకు రమేష్ (42) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. రెవెన్యూ శాఖలో టైపిస్టుగా చేరి ప్రస్తుతం తహసీల్దార్ గా పని చేస్తున్న మెతుకు రమేష్ సీనియారిటీ పరంగా త్వరలో ఆర్డీవో గాకూడా పదోన్నతి పొందాల్సి ఉంది. నిజాంబాద్ నగరం లోని బైపాస్ రోడ్డులో ఉదయం మెతుకు రమేష్ కు గుండెపోటు రాగా అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సౌమ్యుడిగా వివాదరహితుడిగా ఉన్న మెతుకు రమేష్ (42) ఇందల్వాయి తహసీల్దారుగా పని చేసిన సమయంలో ఏసీబీ దాడు కలకలం రేపాయి. ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ యజమానికి చాలాన్ వేయగా దానిని చెల్లించకుండా తనను తహసీల్దార్ లంచం డిమాండ్ చేశాడని ఫిర్యాదు చేయడంతో ఏసీబీ సోదాలను నిర్వహించింది. సోదాల్లో ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఏసీబీ కేసు నమోదు చేయలేకపోయింది. ఈ క్రమంలోనే రమేష్ ను ఇందల్వాయి నుంచి పోతంగల్ కు బదిలీ చేశారు. ఇటీవల అక్కడి నుంచి కలెక్టరేట్ కు బదిలీ చేయగా తాను తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఆ బెంగతోనే గుండెపోటు వచ్చి ఉంటుందని రెవిన్యూ అధికారులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తహసీల్దార్ మెతుకు రమేష్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నిజామాబాద్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామన్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు సంతాపం తెలిపారు.



**సాయి గౌడ్ పార్థివ దేహాన్ని పూలమాలవేసి**

# నివాళులర్పించిన పిల్లుట్ల రఘు

- **యువతకి అండగా నిలుస్తున్న రఘు**

**హుజూర్ నగర్విశాల భారతి:** గరిడేపల్లి మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పోలగాని సాయి గౌడ్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పోలగాని సాయి గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రఘు మాట్లాడుతూ యువత బైక్ నడిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జి కుక్కల వెంకన్న, సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా**

# వేణుగోపాల్ రెడ్డి.

**మేడిపల్లివిశాలభారతి:** బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గౌరవ కార్పొరేటర్ శ్రీ భూక్య సుమన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరగా, గౌరవ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, గౌరవ కార్పొరేటర్లు, గౌరవ కోఆప్షన్ సభ్యులు, గౌరవ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు స్కూళ్లల్లో సవాలక్ష సమస్యలు

- **పాలకులు పట్టించుకోరు అధికారులు కనికరించరు**
- **బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్ కుమార్**



**గరిడేపల్లివిశాలభారతి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నీ సందర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్. ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ఆరంభమై సర్కారు స్కూళ్లు సవాలక్ష సమస్యలకు వేదికగా నిలిచాయి. పాలకులు పట్టించుకోరు అధికారులు కనికరించరు మౌలిక వసతుల్లేవు స్కూళ్లల్లో తిష్టవేసిన సమస్యలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. పాఠశాలలు పున:ప్రారంభమైన నేపథ్యంలో ఎక్కడ చూసినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి ప్రధానంగా మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా కనిపించింది. అన్ని పాఠశాలలో ఇదే పరిస్థితి పాలకుల మాటలకు క్షేత్రస్థాయిలో చేతలకు పొంతన లేకుండా పోయింది. ప్రతిస్కూల్లో పరిస్థితులు చెప్పకనే చెప్తున్నాయని మన ఊరు మన బడి పేరుతో కోట్లకు కోట్లు వెచ్చి స్కూళ్ల రూపురేఖలు మార్చే క్రమంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కనీస అవసరాలను తీర్చాలని స్థానిక పాఠశాల నందు టాయిలెట్ లేక విద్యార్థులు, స్కూల్ టీచర్లు ఇబ్బందికి గురువుతున్నారు. డేరాలు కట్టి టాయిలెట్స్ వాడుతున్నారు అంటే సమస్య ఎంతలా ఉందొ అర్థం చేసుకోవాలని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, కర్రీ సతీష్ రెడ్డి, ఉప్పతల నవీన్, మిరియాల సురేష్ పాల్గొన్నారు.



# గౌడ కులస్తుల హక్కుల కోసం కలెక్టరేట్ ముట్టడి

- **భారీగా తరలివచ్చిన కల్లు గీత కార్మికులు**
- **ఖమ్మం కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేసిన జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ గౌడ్**

**తిరుమలయపాలెం విశాలభారతి:** గౌడ కులస్తులకు బైకు, సేఫ్టీ మోకులు, లక్ష బీసీ లోన్ వెంటనే మంజూరు చేయాలని సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి మహాధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గీత కార్మికులందరికీ బైకులు, సేఫ్టీ మోకులు, బీసీ లోన్ లక్ష రూపాయలను అమలు చేయాలని అలాగే కొత్తగా వచ్చిన యువతరానికి సభ్యత్వం కార్డులు వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర నాయకులు మద్దినేని శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య, మండల కార్యదర్శి కొత్త వెంకన్న గౌడ్, బోడపట్ల సతీష్, చవగాని ఉపేందర్, కొత్త సైదులు, సురిగి శ్రీకాంత్, మెంచు సత్యనారాయణ, సురిగి వెంకన్న, సురిగి సతీష్, కొత్త శ్రీను, సురిగి లింగయ్య, పుల్లెంల వెంకన్న, సోమయ్య కొత్త మల్లయ్య, బోడపట్ల నాగయ్య, కొత్త సైదులు (మంత్రి) సురిగి గణేష్, సురిగి వీరయ్య, లింగాల గణేష్, నక్క వెంకన్న, కొత్త శ్రీను, సురిగి కిట్టు, మొరిగాల చింటు, గునిగంటి నాగయ్య, గుండగా ని మధు, సురిగి లింగయ్య (చిన్న) గుండగాని వెంకటనారాయణ, సురిగి ఉపేందర్, అండెం ఎల్లయ్య, అండెం లింగయ్య, కొత్త సాయిలు, చవగాని కనకయ్య, కొత్త మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**కోదాడవిశాలభారతి:** ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం 2023 24 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల నేటి నుండి స్వీకరిస్తున్నట్లు లక్ష్యడిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర విద్య తో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దగ్గర కావాలని అన్నారు. 202324 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాల ఆయన మాట్లాడారు. 14 సంవత్సరాలు నిండిన వారు చదవడం రాయడం వస్తే పదవ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా ఇంటర్ ను ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పలు కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరుద్యోగులు మహిళలు ప్రజా ప్రతినిధులు ఓపెన్ కోర్సుల ద్వారా అర్హతలను పెంచుకోవచ్చని సూచించారు. గ్రూపులు ఎంపీసీ, బైపీసీ, సైన్స్ ఆర్ట్స్ గ్రూపుల ద్వారా ఆయా గ్రూప్ లలో చెరవొచని అన్నారు పూర్తి వివరాలకు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ నయా నగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన సెల్ నెంబర్ 9542107771, 7981528312 ను సంప్రదించాలని కోరారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికై 12న పాఠశాలలు కళాశాలల బంద్

**లెఫ్ట్ స్టూడెంట్ యూనియన్ పిలుపు**

భద్రాచలం విశాలభారతి: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బందు నిర్వహిస్తున్నట్టు ఈ బందులో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు (యస్ ,భూపేందర్ SFI)( గణేష్AISF)(శివప్రశాంత్PDSU) మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారన్నారు. మంత్రులు ఉప సంఘం తిరుపతి రావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్టుగా ఉందన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న యూనిఫార్మ్స్ , పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు చదువులు చెప్పే టీచర్లు కూడా లేరని పారిశుద్ధ్య కార్మికులు లేరని అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదన్నారు త్రాగునీరు, మధ్యాహ్న భోజనం, బిల్లులు పెండింగ్, మూత్రశాలల సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యా రంగం గొల్లుమంటుందన్నారు మన ఊరుమన బస్తిమనబడి నిధులతో గుత్తేదారులు మంత్రంగా మాత్రమే పనులు చేశారని విమర్శించారు ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడదే పడలేదన్నారు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందని తెలిపారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా అందివ్వలేదని వారు తెలియజేశారు , టీచర్స్ ,లెక్చరర్స్ లేరని ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని రాష్ట్రంలో నాలుగేళ్ల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రూ..5,1777 కోట్ల పెండింగ్ లో ఉన్నాయని వాటిని కనీసం విడుదల చేయడం లేదని గురుకులాలు, కేజీబీవీలు ఇంటర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసినవారికి భవనాలు లేక సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వివరించారు వాటికి నిధులు లేవని లెక్చరర్స్ ,టీచర్స్ లేరని నాణ్యమైన భోజనం లేక ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు జరుగుతున్నాయని వాటిని పట్టించుకోవడంలో అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, వార్డెన్ చాలా పోస్టు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం లేదని రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఒక్క డీఎస్సీ కూడా ఇప్పటివరకు వేయడం లేదని అందుకే ఈ సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కదిలించాలని బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారం చేయాలని వారు తెలియజేశారు అన్ని మండలాల్లో బంద్ విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి నాయకులు భూపేందర్, శివప్రశాంత్,గణేష్, విద్యార్థిని,విద్యార్థులు,నవీన్,పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పునర్మించాలి

- **పిడిఎస్ యు**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**మహబూబాబాద్ విశాల భారతి:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శిథిలావస్థలో ఉన్న భవనాలను పునర్మించాలని పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ పుల్ చంద్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుకు చాలీచాలని నిధులతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని విద్యార్థుల భోజనానికి అధిక నిధులు కేటాయించి మెనూ ప్రకారం పాటించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు హైలెట్స్ సౌకర్యం కల్పించాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి లేని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు నాయకులు గోడిశాల మనోజ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాలవిశాలభారతి:** భవనం హైదరాబాద్ నందు తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి సిఆర్పీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయ, ఉప అధ్యక్షులుగా కృష్ణా రెడ్డి, మహిళ అధ్యక్షులు గా జి. సునీత , జాయింట్ సెక్రటరీ క్రాంతి కుమార్, దుర్గం శ్రీనివాస్ ,కోశాధికారి శ్రీమతి రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షులు గా శ్రీధర్ రెడ్డి, చీఫ్ అడ్వైసర్ టీ. ప్రవీణ్ కుమార్, అధికార ప్రతినిధి గా పడాల రవి మాధవ్, అడ్వైసర్ గా సురేందర్, సంతోస్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బోయ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్షా లో పని చేస్తున్న 21000 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇచ్చేలా ప్రభుత్వం మెడలు వంచి సాధించుకొందాం అని అన్నారు.



# రఘున్న గెలుపు కోసం కాలినడకన శ్రీ వారి దర్శనం

**హుజూర్ నగర్ విశాల భారతి:** హుజూర్ నగర్ నియోజకవర్గం నిరుపేదల నేస్తం పేదల పెనిది పిల్లుట్ల రఘున్న గెలుపు కోసం పిక్ల నాయక్ తండ యువత శ్రీ వారి మెట్లు ఎక్కి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పిల్లుట్ల రఘు రాబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలుపొంది పేద ప్రజలకు అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు హనుమా, గణేష్, నవీన్, కోటేష్, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.




# మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

నల్గొండవిశాలభారతి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఎంఈఓ ఆఫీస్ ముందు మధ్యాహ్నం భోజన కార్మికులు టోకెన్ సమ్మె నిర్వహించడం జరుగుతుంది సమ్మెలో పాల్గొని గణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య పరిష్కరించాలని కనీస వేతన నిర్ణయించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఫిక్స్ వేతనం ఇచ్చింది ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సంవత్సరానికి సరిపడా యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలగోని యాదమ్మ కిన్నెర సైదమ్మ సిరసవడ ఉమా వెంకటమ్మ రూతమ్మ పద్మా రేణుకా నర్సమ్మ పిచ్చమ్మ జ్యోతి అర్ణపూర్ణ తదితరులు పాల్గొన్నారు..




# శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- **నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పట్టించుకోని అధికారులు**
- **కార్పొరేట్ కళాశాలలు కు కొమ్ముకాస్తున్న అధికారులు**
- **కలెక్టర్ కు పిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు**

**సూర్యాపేట విశాలభారతి:** నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల సీజ్ చేయాలని పాఠశాల ముందు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పట్టుకున్న పాఠ్యపుస్తకాలతో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం PDSU SFI AISF సూర్యాపేట జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం PDSU జిల్లా అధ్యక్షుడు పోలేబొయిన కిరణ్, SFI జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ వర్మ, AISF జిల్లా అధ్యక్షులు గోపగాని రవి లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం లో శ్రీ చైత్యన పాఠశాల అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతుంటే పట్టించుకోకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారులు కొమ్ము గాస్తున్నారు అని అన్నారు . ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు నాలుగు వేల నుంచి 12 వేల వరకు పాఠ్య పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల దోపిడీ చేస్తున్న, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న అధికారాలు పట్టించుకోకపోవడం సిగ్గు మాలిన చర్య అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు స్కూల్ ఫిజుల పేరుతో లక్షల రూపాయలు కాకుండా టై, బెల్ట్, పరీక్షల ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న జిల్లా విద్యాధికారి ఎక్కడ కూడా తనిఖీ చేయకుండా స్పందించకుండా, చర్యలు తీసుకోకపోవడం వల్లనే కార్పొరేట్ శ్రీ చెత్యన పాఠశాల తన ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలను అక్రమంగా అమ్ముతుందని అన్నారు .పాఠ్య పుస్తకాలు పట్టుకొని గుర్తు చేసినా కూడా విద్యాధికారులు పట్టించుకోకపోవడం అంటే శ్రీ చైతన్య కుక్క బిస్కెట్లకు కక్కుర్తి పడి అవినీతికి పాల్పడుతున్నారు. శ్రీ చైతన్య పాఠశాల ను సీజ్ చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గారు పాఠశాలను సీజ్ చేయమని డిఈఓ గారికి చెప్పడం జరిగింది.తక్షణమే డిఇఓ గారు పాఠశాలలను సీజ్ చేయాలి లేని ఎడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో వినయ్, ప్రవీణ్, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ లో చేరిన జిన్నారం యువకులు

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి :** బీఆర్ఎస్ అంటేనే కార్యకర్తల పార్టీ అని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారం గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పరిపాలన వ్యవస్థలోను యువతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుల వలె చూసుకోవడంతో పాటు, కష్టనష్టాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. పార్టీలో చేరిన యువకులందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# గడ్డపోతారంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి కాట శ్రీనివాస్ గౌడ్ పూజలు



**పటాన్ చెరు, విశాలభారతి :** జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ జనాభాయి, గ్రామ అధ్యక్షుడు అర్జున్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్, చంద్రయ్య, సత్తయ్య, వెంకటేష్, రమణ, వై శ్రీనివాస్, సత్యం, సుధాకర్, అర్జున్, ఆంజనేయులు, సందీప్, కరుణాకర్, శ్రీనివాస్, సాయి, కుమార్, రాజు, హరివర్ధన్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

**భానూరులో ధన మైసమ్మ బోనాల జాతర..**

ఆషాడమాస బోనాల సందర్భంగా పటాన్ చెరు మండలం భానూర్ గ్రామ పరిధిలో శ్రీ ధన మైసమ్మ అమ్మవారి బోనాల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తొట్టెల ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ యాదగిరి, ఉప సర్పంచ్ ఇక్బాల్, నందిగామ ఉపసర్పంచ్ శ్రీశైలం, పాశమైలారం మాజీ సర్పంచ్ చంద్రయ్య, వార్డ్ సభ్యులు ఎ శ్రీను, బి శ్రీను, సామయ్య, అజిత్, యూత్ కాంగ్రెస్ సభ్యుడు సాగర్, నాయకులు మధు, రవీందర్, రమేష్, నరేందర్, శ్రీకాంత్, శివకుమార్, నర్సింలు, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఇమామ్ నగర్, రాళ్ళకత్వలో వైభవంగా బోనాల ఉత్సవాలు

**పటాన్ చెరు, విశాలభారతి :** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు, బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఇమామ్ నగర్, రాళ్ళకత్వ గ్రామాలలో సోమవారం నిర్వహించిన అమ్మవార్ల బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామదేవతల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ కు ప్రభంజనం..ప్రతిపక్షాలకు పరాభవం తప్పదు

- అధ్యక్షులను మారుస్తున్నరు, ఔట్ డేటెడ్ లీటర్లను చేర్పించుకుంటున్నరు
- ప్రతిపక్షాల చీప్ ట్రిక్కులు చెల్లవు, బీఆర్ఎస్, కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం
- తెలంగాణకు బీజేపి శుష్క ప్రియాలు, శూన్యహస్తాలు
- తెలంగాణ ఏర్పాటుపై అక్కసు వెలగక్కిన మోడీ
- తెలంగాణకు రావలసిన కోచ్ ఫ్యాక్టరీని గద్దలా గుజరాత్ కు తన్నుకుపోయారు
- లడ్డూ అడిగితే ఇచ్చింది పిప్పర్ మెంట్
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు



**పటాన్ చెరువిశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీకి ప్రభంజనం, ప్రతిపక్షాలకు పరాభవం తప్పదని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధ్యక్షులను మారుస్తున్నారని, అవుట్ డేటెడ్ లీడర్లను చేర్పించుకుంటున్నారని, వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, చీప్ ట్రిక్కులు చేసినా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం తెలంగాణకు శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ ఏర్పాటుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్కస్సు వెలగక్కారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు, తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తూ అన్యాయం చేస్తోందని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో మూడు కోట్ల 26 లక్షల రూపాయలతో నిర్మించిన ఫ్రీడమ్ పార్క్, 150 అడుగుల జాతీయ జెండా, 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన డీసీసీబీ బ్యాంకు నూతన భవనాలను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. అనంతరం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన వార్డు కార్యాలయ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బీజేపి, కాంగ్రెస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాల వైపే చూస్తుంది తప్ప దక్షిణాది రాష్ట్రాలకు అడగడుగున వివక్ష చూపుతున్నదని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గద్దలా గుజరాత్ రాష్ట్రానికి తన్నుకుపోయారని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడీ దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు చూడడంతో పాటు, తెలంగాణకు రావలసిన రూ.20 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరీని గద్దలా గుజరాత్ కు తన్నుకుపోయారని, కేవలం 5000 కోట్ల రూపాయల వ్యాగన్ల తయారీ కేంద్రాన్ని ఇచ్చారని దుయ్యబట్టారు.

తాము లడ్డూ అడిగితే..కేంద్రం తెలంగాణకు పిప్పర్ మెంట్ ఇచ్చిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పట్ల అక్కసు వెలగక్కడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రోజుకు జాతీయ నాయకులను తీసుకువచ్చి కథలు చెప్తోందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మోడల్ పై చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని ప్రతిపక్షాల కల్లుబోల్లి కబుర్లు వినే స్థితిలో లేరని చెప్పారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్నీ జిమ్మిక్కులు చేసినా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరోసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ సాధించి పెడతారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నా కోరిక వేరే ఉంది..వద్దన్న పదవి అంటగట్టారు

- ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిపై భూపాల్ రెడ్డి అసంతృప్తి
- మంత్రి హరీష్ రావు సమక్షంలో సంచలన వ్యాఖ్యాలు చేసిన 'వీబీఆర్'



**పటాన్ చెరు, విశాలభారతి:** నా కోరిక వేరే ఉంది.. వద్దన్నా పదవి అంటగట్టారని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన వెన్నవరం భూపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో ఆయన పదవిపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు బీఆర్ఎస్ నాయకత్వం చైర్మన్ పదవి అప్పగించడంపై ఆసక్తి లేనట్టు అసంతృప్తి వెళ్లగక్కారు. తనకు ఇష్టం లేకున్నా..పార్టీ పెద్దల నిర్ణయాన్ని గౌరవించాల్సిన బాధ్యత తన పైన ఉందని, పరిస్థితిని బట్టి తాను కూడా ఏమి చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, తనపై అభిమానంతో పదవి రావడానికి కీలకపాత్ర పోషించిన మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు అని భూపాల్ రెడ్డి అన్నారు. భూపాల్ రెడ్డి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలతో సమావేశంలో పాల్గొన్న వారందరూ ఆశ్చర్యపోయారు.



# ప్రతి ఇంటిలో పచ్చని చెట్లు నాటాలి

**జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య**


**పెన్ పహాడ్ విశాలభారతి:** మండల పరిధిలోని అనంతరం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రతి ఇంటిలో పచ్చని చెట్లు నాటాలని ప్రతి ఇంటికి ఆరు మొక్కలు జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకుపచ్చని మణిహారం తెలంగాణ హరితహార కార్యక్రమం అని ప్రతి ఒక్క కుటుంబంలో విధిగా ఆరు మొక్కలు నాటాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆకుపచ్చని తెలంగాణగా మార్చే ఏకైక నాయకుడు కేసీఆర్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు దంతాల వెంకన్న జింకల నాగరాజు శ్రీను సైదులు పాండు గ్రామ ప్రజలు వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంటి ముందు మహిపాల్ రెడ్డి.. ప్రతి ఇంటి ముందు అభివృద్ధి

- అభివృద్ధిలో పరుగులు పెడుతున్న పటాన్ చెరు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి
- మహిపాల్ రెడ్డి సొంత నిధులతో వికలాంగులకు స్కూటీలు, ఉచిత పోలీసు శిక్షణ
- సీఎం కేసీఆర్ ను గెలిపించుకుందాం.. పటాన్ చెరు వరకు 'మెట్రో'ను సాధించుకుందాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు







**పటాన్ చెరు, విశాలభారతి :**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల కంటి ముందుంటారని, ఆయన చేసిన అభివృద్ధి ప్రతి ఇంటి ముందు కనబడుతోందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరువు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు. కంటి ముందు కనబడే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని, ప్రతి ఇంటి ముందు అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని మంత్రి హరీష్ రావు కోరారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ప్రశంసలో ముంచెత్తారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రజా సేవలు, అభివృద్ధి పనులు గొప్పవని అభినందించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తూ, రోజు రోజుకి అభివృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తోందని మంత్రి ప్రశంసించారు. సొంత నిధులతో వికలాంగులకు స్కూటీలు అందించడంతోపాటు వందలాది మంది విద్యార్థులకు ఉచిత కానిస్టేబుల్ శిక్షణ అందించిన ఘనత స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందన్నారు. ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగట అభివృద్ధితో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఒకనాడు కాలుష్య జలాలతో పటాన్ చెరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని..నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల సీఎం కేసీఆర్ పటాన్ చెరులో పర్యటించి వరాల జల్లు కురిపించారని గుర్తు చేశారు. సుమారు 128 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డి పేట వరకు 75 కోట్ల రూపాయలతో 6 కిలోమీటర్ల మేర 100 ఫీట్ల రహదారిని విస్తరించి ప్రజల కలను సాకారం చేశామని అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయిసముద్రం చెరువును అతి త్వరలో సుందరీకరణ చేస్తామని తెలిపారు.

స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల విజ్ఞప్తి మేరకు రామచంద్రాపురంలో గల ప్రభుత్వ గెస్ట్ హౌస్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేలా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని గత కొంతకాలంగా స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారని. వెంటనే ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ ను మంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వాల హాయంలో బూతు బంగ్లాగా తయారైన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను ఆధునికరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరిక మేరకు అప్పటి రహదారుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేసి ఆధునిక హంగులతో రెండు కోట్ల 40 లక్షల రూపాయలతో గెస్ట్ హౌస్ ను పునర్నిర్మించడం జరిగిందని తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే పటాన్ చెరు వరకు మెట్రో రైలు అందిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల ప్రకటించారని గుర్తు చేశారు. దీంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇప్పటికే సుల్తాన్పూర్ లో మెడికల్ డివైస్ పార్క్, శివానగర్ లో ఎల్ఈడి పార్కులు ప్రారంభించామని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నిండు మనసుతో ఆశీర్వదించి, సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యారు.



## జులై 12న జరిగే విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

**సూర్యాపేటవిశాలభారతి:** విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల , ఇంటర్ కళాశాల బంద్ కు పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ ,ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేటు, కార్పోరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది .విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ ఇవ్వాలిసి ఉండగా ,150 రూపాయలు ఉన్న బస్సు పాస్ చార్జీలను 400 పెంచడం వల్ల విద్యార్థులకు పెనుబారంగా మారింది. దీనివల్ల అనేక పేద బడుగు పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని చదువును మధ్యలోనే వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు ఇచ్చి ప్రతి గ్రామానికి విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తున్నాము,
ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠ్యపుస్తకాలను ,యూనిఫా లను తక్షణమే అందించాలని మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చూసి తక్షణమే 7000 కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల అన్నిటికీ మన ఊరు మనబడి కార్యక్రమా వర్తింపజేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసి , పర్యవేక్షణ అధికారులైన డీఈవో, డిప్యూటీ డీఈఓ , ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు ఇచ్చి, హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వినయ్,నాగరాజు ,సాయి శ్రీశాంత్,, దినేష్, యశ్వంత్, సంజయ్, లోకేష్ ,తరుణ్ ,చంద్రశేఖర్, భరత్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు 20 వేలకు పెంచాలి

- గంట నాగయ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి

**నూతనకల్ విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు 20 వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో ఐదోవ రోజు సమ్మె సందర్భంగా వంట వార్పు నిర్వహించారు.ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ఐదవ రోజుకు చేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సమ్మె ను విచ్ఛిన్నం చేయుటకు ,నిర్బంధం ప్రయోగించినా ఉద్యమం ఆగదని అన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మికుల శ్రమ వల్ల దేశంలో అనేక అవార్డులు పొందిన విషయం మర్చిపోయారని ప్రశ్నించారు. జీవో నెంబర్ 60ప్రకారం సఫాయి కార్మికులకు 15,600, కారోబార్, బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు 19500 వేతనం ఇవ్వాలని పేర్కొన్న ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఉన్న 50వేల ఉద్యోగ కార్మికులకు వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు, సాధారణ భీమా ఐదు లక్షలు పోస్ట్ ఆఫీస్ లో ప్రభుత్వం జమ చేయాలని,కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు దశల వారిగా ఆందోళనలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమ్మెకు ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కుణుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి విరబోయినా రమేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్ మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెఏసి మండల అధ్యక్షులు నకరేకంటి శంబయ్య,ఉపాధ్యక్షులు నెల్లుట్ల కృష్ణ,ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకన్న,మట్టిపల్లి సందీప్,బొద్దని హరిబాబు,వి. శ్రావణ్,చింత సురేష్, చంద్రారెడ్డి,ఎల్లయ్య,మురళి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## జులై 12న విద్యాసంస్థల బంద్

**కోదాడ విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జులై 12వ తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. విద్య సంస్థల బంద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను పట్టణంలోని సుగుణ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు చంద్రరావు, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫాములను అందజేయాలని ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ జరిగే ఈ బందులో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మేధావులు పాల్గొని ఇట్టి బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, సౌజన్య, మౌనిక, ఝాన్సీ, అక్షిత, హిందూ, నవ్య, శ్రావణి, స్పందన, త్రివేణి, అనిత, సుజాత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## ధర్నాలు కాదు.. పోరాటాలకు సిద్ధం కావాలి..

- అడ్డగూడూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల ధర్నాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**అడ్డగూడూరు విశాలభారతి:** తెచ్చుకున్న తెలంగాణలో మన హక్కుల కోసం ధర్నాలు కాదు పోరాటాలకు సిద్ధం కావాలని పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ధర్నా చేస్తున్న కార్మిక సిబ్బందికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ధర్నాలు కాదు పోరాటాలతో తెచ్చుకున్న తెలంగాణలో మా హక్కులు మాకు కావాలి అని కొట్లాడుదాం మన హక్కులను సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అడ్డ గూడూరు మండలం మా నాయకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడారి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి హుటాహుటిన గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.కడారి వెంకన్న కుమారులు వారికి చదువులకయ్యే ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే ఖర్చులకి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. వెంకన్న పార్థివ దేహాన్ని మోస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు అడ్డ గూడూరు కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కోదాడ విశాలభారతి:** కోదాడ మండలం తొగర్రాయి పల్లె దవాఖానా శంకుస్థాపన కార్యక్రమంను గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 122 పల్లె దవాఖానాల నిర్మాణానికి ఏర్పాట్లు, గ్రామాలలో పల్లె దవాఖాన వైద్యుల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. 134 వైద్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, తమ చరవాణికే రిపోర్టులు పంపించడం జరుగుతుందని అన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
అన్ని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు 29 సంవత్సరాలు నుండి 30వ సంవత్సరంలోకి వచ్చిన ప్రతి ఒక్కరి మధుమేహ పరీక్షలు, రక్త పోటు పరీక్షలు నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. బిపి మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తల వద్ద లభించు మాత్రలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పల్లె దవాఖానా రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాపుగల్లు వైద్యాధికారి డాక్టర్ ధర్మ తేజ , పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ లావణ్య, స్థానిక సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, సూపర్వైజర్ సిద్ధమ్మ, టీఎస్ ఎంఐడిసి అధికారులు అనిరుధ్, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, పంచాయతీ కార్యదర్శి అవినాష్, ఏడుకొండలు, నాగరాజు, యలమర్తి రాము, కలకొండ బిక్షం, అమర బోయన వీరబాబు, ఆశా కార్యకర్తలు సైదమ్మ , నాగలక్ష్మి, నాగమణి రోశమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టుల పేరుతో వసూల్ దందా

**చర్ల, విశాలభారతి:** మావోయిస్టుల పేరుతో నకిలీ తుపాకితో కొంతకాలంగా వ్యాపారులను బెదిరించి వారి వద్ద నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన చర్ల పోలీసులు, వారి వద్ద నుండి రూ.2370/ నగదు మరియు ఒక నకిలి తుపాకి ని స్వాధీనం చేసుకున్నమని చర్ల సిఐ అశోక్ తెలిపారు.పోలీసు తరపునుండి ప్రజలకు విజ్ఞప్తి ఇటువంటి బెదిరింపులకు భయపడి మీరు కష్టపడిన సొమ్ము వృధా చేసుకోవద్దు. ఇలాంటి సంఘటన జరిగితే పోలీసులకు వెంటనే చెప్పి సకాలంలో వారిపై చర్యలు తీసుకోవటానికి సహాయం చేయాలని. పోలీస్ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని కోరుతున్నాం.

**నిందితుల వివరాలు**

1)శ్యామల రాధాకృష్ణ S/O వీరన్న (లేటు), వయసు: 31 సంవత్సరాలు r/o: గన్నవరం గ్రామం చర్ల మండలం 2) శ్యామల జలంధర్ S/o వెంకటేష్, వయస్సు: 23 సంవత్సరాలు, R/O: చిన్న మెడిసిలేరు గ్రామం, చర్ల మండలం
3) శ్యామల నవీన్ S/O నాగయ్య, వయస్సు: 21 సంవత్సరాలు, r/o: చిన్న మిడిసిలేరు గ్రామం, చర్ల మండలం 4) తెల్లం సంతోష్ S/O లేటు వెంకటేశ్వర్లు, వయస్సు 22 సంవత్సరాలు, r/o: C.కొత్తూరు గ్రామం, చర్ల మండలం
1) బి.అశోక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చర్ల
2) టి.వి.ఆర్. సూరి సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చర్ల 3) టి.వెంకటప్పయ్య సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చర్ల



## ఉత్తమ ప్రతిభ కనబర్చిన కృష్ణవేణి విద్యార్థులు

**చిట్యాలవిశాలభారతి:** రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీ పరీక్షల్లో చిట్యాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఎక్స్ ప్లోరా అనే సంస్థ నిర్వహించిన ది నాలెడ్జ్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో కృష్ణవేణి విద్యాలయం విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీ పరీక్షలలో 10వ తరగతి విద్యార్థిని కే అక్షిత, 9వ తరగతి విద్యార్థిని పొట్లపల్లి దీక్షిత, 8వ తరగతి విద్యార్థి కొత్తకొండ రోహిత్ పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను పాటశాల యాజమాన్యం అభినందించడం ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కే.శ్రీధర్, ప్రిన్సిపల్ బి.యాదగిరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కంప్లైంట్



**సూర్యాపేటవిశాలభారతి:** తెలంగాణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యుల వ్యక్తిగత జీవితం పైన అనుచిత వాక్యాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు రామగిరి శివసాయి ఆధ్వర్యంలో మరియు సూర్యాపేట నాయకులు స్థానిక సూర్యాపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సూర్యాపేట నాయకులు గుడిసె గౌతమ్ , లింగా నాయక్ , వెలుగు గణేష్ , దుబ్బ క్రాంతి , సూరారపు సాయికుమార్ , మనీ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## కృష్ణయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పోలంపల్లి సుధాకర్ గౌడ్

**మునగాల విశాలభారతి:** ది లీడర్ పేజీ అనే హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ వారు మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి సుధాకర్ గౌడ్ కరోనా కష్టకాలంలో పేదవారికి సహాయం చేసినందుకు గాను జిల్లా వ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను హైదరాబాద్ లోని లీడర్స్ పేజీ అనే స్వచ్ఛంద సంస్థ అవార్డు ప్రకటించింది. ది లీడర్ పేజీ స్వచ్ఛంద సంస్థ కి చెందిన గడ్డం విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా బిసి భవనంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ది లీడర్ పేజీ హైదరాబాద్ వారు గత కోవిడ్ కాలంలో నేను చేసిన సేవ కార్యక్రమాలకు. వివిధ సామాజిక సేవలు చేసినందుకు వారు గుర్తించి నాకు సర్టిఫికెట్స్ అండ్ అవార్డు అనౌన్స్మెంట్ చేసిన ది లీడర్ పేజీ స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ముందు రోజుల్లో ఇంకెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ను బీసీ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశీ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అభినందించారు.



## కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

- మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

**పాలకుర్తి విశాలభారతి:**పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుసతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఎర్పాటు చేశాం అన్నారు.రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా కుట్టు మిషన్ శిక్షణ ను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పించి పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రవేశపెట్టిన ఘనత మంత్రి దయాకర్ రావు దక్కుతుందని అన్నారు.
పైలెట్ ప్రాజెక్టుతో పాటు నియోజకవర్గంలోని అడపడుచులందరికి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విడుతల వారిగా శిక్షణ అందించి కుట్టు మిషన్ అందజేస్తామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్, భారత రాష్ట్ర సమితి పాలకుర్తి మండల అధ్యక్షులు పుస్కూరి శ్రీనివాస్ రావు జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ &పాలకుర్తి జడ్పీటీసీ ముస్కు రాంబాబు, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎండి మదార్ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు, ఎర్రబెల్లి రాఘవరావు మాజీ కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కల్వల భాస్కర్ రెడ్డి, ముత్తారం గ్రామ సర్పంచ్, కత్తి సైదులు, వల్మిడి గ్రామ సర్పంచ్, ఒంటెల మాధవి, బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు, చింత కింది ఉపేందర్, ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పంగ సైదులు వల్మిడి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళ తదితరులు పాల్గొన్నారు.



# పూరి డబుల్ ఇస్మార్ట్ గ్రాండ్ గా లాంచ్

ఉస్తాద్ రామ్, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులని అలరించనుంది. వారి కల్ట్ బ్లాక్‌బస్టర్ 'ఇస్మార్ట్ శంకర్' సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' కోసం వీరిద్దరూ మళ్లీ కలిశారు. ఈసారి డబుల్ మాస్, డబుల్ ఎంటర్టైన్మెంట్ ఉండబోతోంది. పూరి కనెక్ట్స్‌పై పూరీ జగన్నాథ్, ఛార్మి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. విషు రెడ్డి సీఈవో. ఈరోజు కోర్ టీమ్, కొంతమంది ప్రత్యేక అతిథుల సమక్షంలో 'డబుల్ ఇస్మార్ట్' లాంచ్ వేడుక గ్రాండ్ గా జరిగింది. ఛార్మి క్లాప్ ఇవ్వగా, హీరో రామ్ పోతినేనిపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి స్వయంగా పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ముహూర్తపు సన్నివేశంలో "ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్' అని రామ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. "డబుల్ ది ఎంటర్‌టైన్‌మెంట్! డబుల్ ది యాక్షన్! డబల్ ది మ్యాడ్‌నెస్! వి ఆర్ బ్యాక్ !! #డబుల్ఇస్మార్ట్ మోడ్ ఆన్! " అంటూ లాంచింగ్ ఈవెంట్ లో ఫోటోలని ట్విట్టర్ లో షేర్ చేశారు రామ్ డబుల్ ఇస్మార్ట్ రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 12 నుంచి ప్రారంభం కానుంది. ఇస్మార్ట్ శంకర్ రామ్‌తో పాటు పూరీ జగన్నాథ్‌కి చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా హీరోకి, దర్శకుడికి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఎక్సయిట్మెంట్, అంచనాలు భారీగా వున్నాయి. పూరి జగన్నాథ్ చాలా పెద్ద స్పాన్ కలిగి కథ రాశారు. ఇది అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో భారీ బడ్జెట్ తో రూపొందనుంది. రామ్‌ని ఇస్మార్ట్ శంకర్ కంటే మాసియర్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారు పూరి జగన్నాథ్. డబుల్ ఇస్మార్ట్ పాన్ ఇండియా విడుదల కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో మార్చి 8, 2024న మహా శివరాత్రికి విడుదలౌతుంది.

# మెరిసిపోతున్న ఆండ్రియా..!

తమిళ సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నట్లో ఆండ్రియా జెరెమియా ఒకరు. విభిన్న చిత్రాల తో ఆమె అక్కడివారి ని ఆకట్టుకున్నారు. ఇప్పటి వరకు ఆమె చాలా సినిమాల్లో నటించారు. తమిళ్ డబ్బింగ్ సినిమా లతో తెలుగు ప్రేక్షకుల ను అలరించింది ఆండ్రియా. ఇక్కడి ప్రేక్షకుల కు కూడా చేరువయ్యారు. డైరెక్ట్ గా తెలుగు లోనూ ఓ సినిమా లో నటించారు. నాగ చైతన్య తడాఖా సినిమా లో ఆమె తన నటతో ఆకట్టుకున్నారు. ఆండ్రియా సోషల్ మీడియా లోనూ చాలా చురుకుగా ఉంటారు. ఎప్పటికప్పుడు తన ఫోటోల ను షేర్ చేసి అలరిస్తూ ఉంటుంది. తాజాగా కూడా ఆమె కొన్ని ఫోటోలు షేర్ చేయగా అవి ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఆమె తెలుపు రంగు డ్రెస్ లో మెరిసింది. టైట్ ఫిట్ మినీ డ్రెస్ లో ఆమె చాలా అందంగా కనిపిస్తున్నారు. తన థైస్ షో చూస్తూ క్యూట్ గా ఫోటోల కు ఫోజులు ఇచ్చారు. వెనక మిర్రర్ కి ఉన్న లైట్ వెలుతురు లో ఆమె మరింత గ్లామరస్ గా కనిపిస్తుండటం విశేషం. ఇప్పటి వరకు ఆండ్రియా నటిగానే చాలా మందికి తెలుసు. కానీ ఈ బ్యూటీ కేవలం నటిగానే కాదు సింగర్ గానూ తన ప్రతిభను చాటారు. రామ్ చరణ్ నటించిన ఎవడు సినిమా లో ఓయే ఓయే పాట పాడి అలరించింది. ఇక నాగచైతన్య దడ సినిమా లోని దీవాళీ దీపాన్ని పాట ఎంత ఫేమసో తెలిసిందే. ఈ బ్యూటీ అటు సినిమాల్లో నటిస్తూ.. ఇటు సింగర్ గా తన సత్తా చాటుకుంటోంది. సినిమాల్లో మాత్రమే కాదు అప్పుడప్పుడు మ్యూజిక్ షోలు కూడా చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. ఆమె దాదాపు 15 సంవత్సరాల పాటు మ్యూజిక్ నేర్చుకోవడానికి క్లాసుల కు వెళ్లిందట. అందుకే తాను ఈ విధంగా పాడగులుగుతున్నానంటూ గతంలో చెప్పడం విశేషం. ఆండ్రియా తమిళ సినీ పరిశ్రమ లోకి ముందుగా సింగర్గా ఎంట్రీ ఇచ్చారు. 2005లో 'కందా నాల్ ముదల్' అనే తమిళ సినిమా ద్వారా సినిమా రంగం లోకి అడుగుపెట్టారు.
కాగా ఆండ్రియా చాలా సార్లు వార్తల్లోకి ఎక్కిన సందర్భాల్లో ఉన్నాయి.తమిళ హీరోలు మ్యూజిక్ డైరెక్టర్లతో ఆమెకు లవ్ ఎఫైర్స్ ఉన్నాయని వార్తలు రావడం విశేషం. ముఖ్యంగా ధనుష్ ఫహాద్ ఫాజిల్ అనిరుధ్ రవిచందర్ వంటి వారితో ప్రేమాయణం నడిపింద ని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. అనిరుధ్ తో అయితే ఏకంగా ఫోటోలు కూడా బయట కు లీక్ అవ్వడం విశేషం.




# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' వీడియో సాంగ్ రిలీజ్



నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ఆగస్ట్ 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్‌లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. తాజాగా ఈ చిత్రం నుంచి లేడీ లక్ అంటూ సాగే వీడియో పాటను రిలీజ్ చేశారు. లేడీ లక్ అంటూ సాగే పాటను రామజోగయ్య శాస్త్రి రచించగా.. కార్తిక్ ఆలపించారు. రధన్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక వీడియో సాంగ్‌లో నవీన్ పొలిశెట్టి ఎనర్జీ, అనుష్క చార్మింగ్ లుక్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఇక స్టార్ హీరో ధనుష్ పాడిన పాట చార్ట్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అన్విత రవళి శెట్టి పాత్రలో అనుష్క.. స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి పాత్రలో నవీన్ పొలిశెట్టి పాత్రలు మనసులను హత్తుకునేలా రూపొందించారు మేకర్లు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఆగస్ట్ 4న ఈ చిత్రం విడుదలకాబోతోంది.

# దిల్ రాజు సుకుమార్.. రిజెక్ట్ చేసిన శ్రీలీల!

ఎన్ని సినిమాలు చేసినా కూడా ఈ రోజుల్లో కొంతమందికి సరైన గుర్తింపు రాదు. ఒక బ్రాండ్ ఇమేజ్ కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తూ ఉంటారు. కమర్షియల్ సినిమాలు ఎన్ని చేసినా సరైన టెక్నీషియన్ చేతిలో పడే వరకు కూడా ఆ క్రేజ్ అయితే రాదు. ముఖ్యంగా దిల్ రాజు లాంటి నిర్మాత ప్రొడక్షన్లో ఒక సినిమా చేసే ఆఫర్ దొరికితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మిస్ చేసుకోరు.
ఇక ఇలాంటి బడా నిర్మాతతో సుకుమార్ చేతులు కలిపితే ఇక ఆ గోల్డెన్ ఛాన్స్ అయితే ఎలాగైనా దక్కించుకోవాలని అనుకుంటారు. కానీ ఒక హీరోయిన్ మాత్రం ఇద్దరూ కలిసి ఉన్న ఒక ప్రాజెక్టును మాత్రం రిజెక్ట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు ప్రస్తుతం బిజీ బిజీగా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు అందుకుంటున్న శ్రీలీల అని తెలుస్తోంది.
ఈ బ్యూటీ పెళ్లి సందడి సినిమాతో మంచి క్రేజ్ అందుకొని ఆ తర్వాత ధమాకా సినిమాతో 100 కోట్ల బాక్సాఫీస్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇక అప్పటినుంచి గ్యాప్ లేకుండా దూసుకుపోతోంది. అయితే సుకుమార్ అలాగే దిల్ రాజు సంయుక్తంగా నిర్మించబోయే ఒక సినిమాలో ఈ బ్యూటీకి ఆఫర్ ఇచ్చారట. కానీ ఆమె చేయలేనని చెప్పేసిందట. ఆ ప్రాజెక్టు మరేదో కాదు దిల్ రాజు సోదరుడి కొడుకు ఆశిష్ సినిమా.
సెల్ఫిష్ అనే ఆ సినిమాలో ప్రస్తుతం 'లవ్ టుడే' ఫేమ్ ఇవానా హీరోయిన్ గా నటిస్తోంది. అయితే ఆమె కంటే ముందే శ్రీలీల ను అనుకున్నారు. సుకుమార్ కూడా ఒక నిర్మాతగా ఇందులో ఉన్నారు. ఆయన శిష్యుడు కాశీ విశాల్ ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. అయితే మొదట కథ ఫిక్స్ అవ్వగానే శ్రీలీల సినిమాకు బాగా సెట్ అవుతుంది అని సుకుమార్ సలహా ఇచ్చారట.
ఇక దిల్ రాజు టీం ఆమెను కలిసింది కానీ అప్పటికే శ్రీలీల చాలా బిజీగా మారిపోయింది. ఆ టైమ్ లో ధమాకా సినిమాతో పాటు మరికొన్ని ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉన్నాయి. ఇక డేట్స్ అడ్జస్ట్ చేయలేక దిల్ రాజు ఆఫర్ ను సున్నితంగానే తిరస్కరించిందట. ఆ విధంగా ఈ బ్యూటీ ఈ టాలీవుడ్ బిగ్ ప్రొడ్యూసర్ డైరెక్టర్స్ ఆఫర్ ను రిజెక్ట్ చేసింది. మరి భవిష్యత్తులో దిల్ రాజు ప్రొడక్షన్లో ఆమెకు ఛాన్స్ వస్తుందో లేదో చూడాలి.






# #RT4GM అనౌన్స్ మెంట్

మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని లది సక్సెస్ ఫుల్ కాంబినేషన్. వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ విజయాల్నిపూర్తి చేశారు. ఇప్పుడీ బ్లాక్ బ్లాక్ బస్టర్ కాంబో నాలుగోసారి చేతులు కలిపింది. ఈ ప్రాజెక్ట్ ని టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్మిస్తోంది. ఈరోజు #RT4GM సినిమా అధికారికంగా అనౌన్స్ చేశారు. #RT4GM కోసం యూనిక్ అండ్ పవర్ ఫుల్ కథను రాశారు గోపీచంద్ మలినేని. అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో భయానక స్థితిలో వున్న ఓ గ్రామం, కాలిపోతున్న ఇల్లు, డేంజర్ బోర్డు కనిపిస్తున్నాయి.
టెర్రిఫిక్ గా వున్న ఈ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో, అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. స్టార్ కంపోజర్ ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. మిగిలిన వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# బేబీ ..ఫ్రెష్ అప్రోచ్ ఉన్న లవ్ స్టోరి



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య లు కలిసి నటించిన మూవీ బేబీ. కలర్ ఫోటో లాంటి నేషనల్ అవార్డ్ సినిమాను ప్రొడ్యూస్ చేసిన సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది. ఇక ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. జూలై 14న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంలో తన పాత్ర విశేషాలు తెలిపారు హీరో విరాజ్ అశ్విన్ ఈ సినిమాలో నా పాత్ర పేరు విరాజ్. తొలిసారి నా రియల్ నేమ్ క్యారెక్టర్ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఆనంద్, వైష్ణవి, నా పాత్రలు చాలా సహజంగా ఉంటాయి. రియల్ వరల్డ్ తో కనెక్ట్ అయినట్లు బిహేవ్ చేస్తుంటాయి. నేను కాలేజ్ స్టూడెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను. జీవితం గురించి ఏమీ తెలియని ఓ కుర్రాడు. యంగ్ అండ్ ఎనర్జిటిక్ గా ఉంటాడు. బేబీ గురించి చెప్పాలంటే దర్శకుడు సాయి రాజేష్ ప్రతి విషయాన్ని జాగ్రత్తగా డీల్ చేశాడు. ప్రతి క్యారెక్టర్ కు ఒక బ్యాక్ స్టోరి చెప్పారు. దాంతో నా క్యారెక్టర్ అలా ఎందుకు బిహేవ్ చేస్తుంది అనేది తెలిసిపోయి యాక్టింగ్ ఈజీ అయ్యింది. మా సినిమా ట్రైలర్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. బేబీ సినిమాలో డైలాగ్స్ ప్రత్యేక ఆకర్షణ అవుతాయి. వైష్ణవి తన క్యారెక్టర్ లో చాలా బాగా నటించింది. ఆమెకు ఓటీటీల్లో నటించిన ఎక్స్‌పీరియన్స్ ఉంది. అయినా ఇలాంటి పెద్ద సినిమాను తన భుజాలపై వేసుకుంది. ఎందుకంటే సినిమా అంతా తన చుట్టూ రిలేట్ అయి ఉంటుంది. వైష్ణవి బేబీ హీరోయిన్ గా పర్ఫెక్ట్ ఛాయిస్ అనుకోవచ్చు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.